# డాక్టర్ జోగధేను స్వరూప్ కృష్ణ




సంక్షిప్తంగా వీరి వివరాల్లోకి వస్తే - ఈ రాయలసీమ ముద్దుబిడ్డ కడప జిల్లాలోని ప్రొద్దుటూరు ఎస్.సి.ఎన్.ఆర్. ప్రభుత్వ కళాశాలలో తెలుగు విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెస్సర్ గా పనిచేస్తున్నారు. వీరికి, తెలుగువారి ఆదరణ లేక అంతరించిపోతున్న మన జానపద కళారూపాలంటే అంతులేని ప్రాణం. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి,మన రాష్ట్రంలో మరుగునపడిపోతున్న ఈ కళారూపాలని "వీడియో"ల రూపంలో భద్రపరిచే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.

కవిత్వం అన్నా, పరిశోధన అన్నా, సామాజిక స్పృహ కలిగించే కార్యక్రమాలు అన్నా వీరికి ఎంతో ఇష్టం.

ఎం.ఏ, ఎం.ఫిల్ చేసిన వీరు కొడవటిగంటి కుటుంబరావుగారి "షార్ట్ స్టోరీస్" మీద పరిశోధన చేసి పీ.హెచ్.డి పట్టా పుచ్చుకున్నారు. వీరి రచనలలో ప్రచురణకు నోచుకున్నవి - "ఇప్పుడో నది కావాలి (కవిత్వం)", "ఇంటాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ ఆఫ్ ఫోల్క్ ఆర్ట్స్ ఆఫ్ రాయలసీమ". వీరు మరెంతో మందికి స్ఫూర్తి కావాలి అని కోరుకుంటూ - ఎవరయినా వీరిని జానపద కళాసంపద గురించి సంప్రదించదలిస్తే ఇదిగో చిరునామా


**Address:**

**Dr. J.Swarup Krishna Murthy,**
**Assistant Professor,**
**SCNR Govt.College,**
**Proddatur, Kadapa Dist.**

**Phone:**
**Mobile 091 9849846989,**
**Fax 09564 256843,**
**House: 08564 256843**

డాక్టర్ జోగధేను స్వరూప్ కృష్ణగారి సౌజన్యంతో, ఆంధ్ర దేశ జానపద కళారూపాలు "వీడియో" రూపంలో మీ ముందుకు తీసుకుని రావటానికి అవకాశం కలిగినందుకు, ఆ అద్భుతమయిన జానపద కళారూపాలు మీతో పంచుకునేందుకు అనుమతి ఇచ్చిన ఆయనకు మనఃపూర్వక ధన్యవాదాలతో. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి తన పీ.హెచ్.డి రీసెర్చి లో భాగంగా ఆయన స్వంతంగా వీటన్నిటినీ భావితరాలకోసం పదిలపరచినందుకు ఆ భగవంతుడు ఆయన్ని సదా చల్లగా చూడాలి అని కోరుకుంటూ, ఈ వీడియోల మీద సర్వహక్కులు వారికే చెందుతాయి అని - ఎవరయినా వీటిని వాడుకోదలిస్తే ముందుగా వారి అనుమతి తీసుకోవలసినదిగా కోరటమయినది.

మాగంటి వంశీ మోహన్

www.maganti.org